## పిల్లలందరికి అల్బెండజోల్ మాత్ర వేయించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**కొండపాక, జూలై 13, ప్రభాతవార్త**

పిల్లలందరికి తప్పని సరిగా నూలిపురుగుల నిరవారణ మాత్రలను వేయించాలని జిల్లా కలెక్టర్ కె, హైమావతి అదికారులను అదేశించారు. సోమవారం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమె జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మాత్రాలను వేసి మాట్లాడారు. ఎదిగే పిల్లలు సంపూర్ణ అరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు పిల్లలందరికి తప్పని సరిగా అల్బెండజోల్ మాత్రలను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి దన్‌రాజ్, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్, డాక్టర్ శ్రీధర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## పుల్లూరు బండలో రామయ్య భద్రాచల తలంబ్రాల పంపిణీ

**సిద్దిపేట రూరల్, జూలై 13, ప్రభాతవార్త :**

భద్రాచల రామయ్య కళ్యాణ ముత్యాల తలంబ్రాలను సోమవారం మండల పరిధిలోని పుల్లూరు బండ శివాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భక్తులచే భజన చేయించి దేవాలయం చుట్టూ పల్లకి సేవతో తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం తలంబ్రాల పవిత్రత,వాటి విశిష్టత తెలియజేసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామయ్య కళ్యాణానికి ఈ యేడు 300 కిలలో గోటి తలంబ్రాలు అందించమన్నారు. పుల్లూరు నుంచి పెద్ద యెత్తున్న గోటి తలంబ్రాలు ఒలిచి అందించారని తెలిపారు. భద్రాచలం నుంచి 100 కిలోల ముత్యాల తలంబ్రాలు భక్తుల కోసం తీసుకొచ్చినట్లు తెలిపారు.భద్రాచల తలంబ్రాలు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు భక్తులు తెలిపారు. అనంతరం రామకోటి రామరాజును ఆలయ కమిటీ ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు దేశెట్టి రాజు, గడ్డ మాధవరెడ్డి, కుంచం లత, బాలకిషన్, సురేష్, భక్తులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ తదితరులు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఆమె మాట్లాడారు. అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. జిల్లాలో 109 దరఖాస్తులు స్వీకరించినట్లు వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య,ఎస్డిసి సుదర్శన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనతోనే బాలల ఆరోగ్యం

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



నులిపురుగుల నివారణ మందు వేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

**మెదక్, జూలై 14, ప్రభాతవార్త:** మెదక్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతిరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గణేష్, ప్రజాప్రతినిధులు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి బాలికలకు ఆల్బెండజోల్ మాత్రల స్వయంగా కలెక్టర్ వేయడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నులిపురుగుల నిర్మూలన తోనే బాలలు ఆరోగ్యంగా ఉంటారని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. అలాగే పిల్లలు చేతుల శుభ్రతవల్ల అనేక వ్యాధులను నివారించ వచ్చునని, భోజనానికి ముందు, తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలని తెలిపారు. మునిసిపల్ చైర్‌పర్సన్ రాధికభూపతిరాజు మాట్లాడుతూ ఆరోగ్యంగా వున్న పిల్లల్ని చూస్తే సంతోషం కలుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు అల్బెండజోల్ టాబ్లెట్లను ఉచితంగా వేస్తున్నారని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.గణేశ్వర్ మాట్లాడుతూ అల్బెండజోల్ టాబ్లెట్ వల్ల పిల్లలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డా.జయశ్రీ, మాస్ మీడియా అధికారి అన్వర్, మెడికల్ ఆఫీసర్ డా.సాయి గౌతం, సిహెచ్ఓ ప్రదీప్, పిహెచ్ లిల్లీగ్రేస్, రిటైర్డ్ హెచ్ఈవో రమేష్, సిస్టర్ మేరీ, సునీత, ల్యాబ్ టెక్నీషియన్ వంశీధర్ రెడ్డి, రమేష్, పాఠశాల హెడ్‌మాస్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సెంట్రల్ జైలును సందర్శించిన న్యాయమూర్తి



సంగారెడ్డి సెంట్రల్ జైలును సందర్శిస్తున్న న్యాయమూర్తి సౌజన్య

**కంది, జూలై 13, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి సౌజన్య మండల కేంద్రమైన కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలును సందర్శించారు. జైలులో ఉన్న బెరెక్‌లను, గదులను, వంట గదిని, జైలు పరిసరాలను పరిశీలించారు. ఖైదీలకు జైలులో ఉన్న సదుపాయాలను, ఖైదీలకు అందిస్తున్న భోజనం వివరాలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. ఖైదీల అవసరాలు, సదుపాయాలు అన్ని అందేలాచూడాలని జైలు జైలర్‌కు సూచించారు. ఖైదీలకు ఉచితంగా న్యాయ సేవలు అందించేందుకు న్యాయవాదిని అవసరమైతే నియమిస్తామని ఖైదీలకు సూచించారు. ఖైదీలకు అందచేస్తున్న భోజనం రుచిని న్యాయమూర్తి పరిశీలించారు. కార్యక్రమంలో జైలు సిబ్బంది ఉన్నారు.

## అవినీతి ఉపాధ్యాయురాలిపై కలెక్టర్‌కు నివేదిక అందిస్తా

### ఇన్‌చార్జి డిఈఓ రమేష్

**కొండపాక, జూలై 13, ప్రభాతవార్త :** అవినీతి అరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయురాలిపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతికి నివేదిక అందజేస్తానని జడ్పి సిఈఓ, ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ తెలిపారు. కొండపాక మండల పరిధిలోని మర్పడ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డును అందుకున్న ఉపాధ్యాయురాలు గీతపై కొన్నిరోజుల క్రితం అర్జిత సెలవుల విషయంలో అవినీతి పాల్పడ్డారంటూ అరోపణలు వచ్చాయి. ఈ అరోపణలపై ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపట్టారు. కానీ విచారణ అనంతరం ఆమెపై చర్యలు తీసుకోవడానికి డిఈఓ శాస్త్రి సెలవులో వెళ్లడంతో ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకోవాల్సిన జడ్పీ సిఈఓ రమేష్, ఇన్‌చార్జి డిఈఓగా బాధ్యతలు తీసుకోవడంలో ఆలస్యం కావడంతో ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవడంలోనూ జాప్యం జరిగింది.

**ఇన్‌చార్జి డిఈఓ వివరణ...**

సోమవారం ఇన్‌చార్జి డిఈఓగా, జడ్పీ సిఈఓ రమేష్ బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను కలిసి ఉపాధ్యాయురాలి విషయంలో వివరణ కోరాగా కలెక్టర్‌కు నివేదిక అందించి ఉపాధ్యాయురాలిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా మర్పడ్గ పాఠశాలకు ఇంచార్జి హెచ్‌ఎంను త్వరలో నియమించి విద్యార్థుల, ఉపాధ్యాయులు ఇబ్బందులు తీరుస్తామన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు

## ఎలినినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు మూడు దశల్లో కంటింజెన్సీ ప్లాన్ : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**సంగారెడ్డి బ్యూరో, జూలై 13, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను ముందుగానే అంచనా వేసి, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా శాస్త్రీయ ప్రణాళికతో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో రాష్ట్రస్థాయి వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, వాతావరణ తదితర అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో "రాష్ట్రంలో ఎల్‌నినో నేపథ్యంలో కంటింజెన్సీ ప్లానింగ్" పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో రాష్ట్రంలోని ప్రస్తుత వర్షపాత పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, వర్షాలు ఆలస్యం అయ్యే అవకాశాలు, అధిక ఉష్ణోగ్రతల ప్రభావం, భూగర్భ జలాల లభ్యత, ఖరీఫ్ పంటలపై ప్రభావం, రైతులకు అందించాల్సిన సాంకేతిక సూచనలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ చర్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రామాణికంగా తీసుకుని మూడు దశల్లో కంటింజెన్సీ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. వర్షపాత పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ ప్రతి జిల్లాకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ముందస్తుగా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి సవాలుగా మారిన నేపథ్యంలో శాస్త్రీయ వ్యవసాయ విధానాలను అనుసరించాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సహకారంతో ప్రతి జిల్లాకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలుచేయాలని మంత్రి సూచించారు. సమావేశంలో వ్యవసాయ సహకార శాఖ ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్, ఉద్యాన సెరికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్‌భాష, స్పెషల్ కమిషనర్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ రాహుల్ రాజ్, ప్రతి జిల్లాలో వర్షపాతం, నీటి లభ్యత ఆధారంగా ఏ పంటలు సాగు చేయాలో రైతులకు స్పష్టమైన సూచనలు అందించాలని, వాతావరణ శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖల నుంచి రోజువారీ సమాచారం సేకరించి రైతులకు చేరవేయాలని మంత్రి తెలిపారు. వాతావరణ సమాచారం, వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల స్థితి వంటి అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించి రైతులు ముందస్తు నిర్ణయాలు తీసుకునేలా చూడాలని సూచించారు. వ్యవసాయ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి, టీజీఎస్‌డబ్ల్యూసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.లక్ష్మి, టీజీఎస్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి.పాటిల్, హాకా మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్, భారత వాతావరణశాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, ఐసీఏఆర్, ఐఐఓఆర్, ఐఐఎంఆర్, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, అలాగే వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, భూగర్భ జలాలు, నీటిపారుదల, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



చెట్లు నరికిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

### 'వార్త'కు స్పందన

## చెట్లు నరికేసినవారిపై చర్యలు తీసుకుంటాం : ఎంపిడివో

**టేక్మాల్, జూలై 13, ప్రభాతవార్త:**

'వార్త' దినపత్రికలో 'ధనుర రోడ్డులో అక్రమంగా నరికిన చెట్లు' శీర్షికతో వెలువడిన కథనానికి మండల అధికారులు స్పందించారు. ఎంపీడీవో సత్యనారాయణ, టేక్మాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ విషయంపై మాట్లాడుతూ అనుమతులు లేకుండా చెట్లు నరకడంతోపాటు తమకు తెలియదు అంటూ బుకాయిస్తున్నవారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నామన్నారు. విద్యుత్ తీగలకు అడ్డం వస్తున్నాయన్న ఉద్దేశంతో కొమ్మలను తీయాల్సిందిపోయి చెట్లను నరికి వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్య తీసుకుంటామని చెప్పారు. ఈమేరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపిడిఓ సత్యనారాయణ చెప్పారు.

## తల్లి కూతుళ్లను కాటేసిన పాము

### కూతురు మృతి.. తల్లి పరిస్థితి విషమం



మృతి చెందిన హరిక (ఫైల్ ఫొటో)

**మెదక్/చిన్నశంకరంపేట, జూలై 13, ప్రభాతవార్త:** తల్లి కూతుళ్లను పాము కాటేయగా కూతురు మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం మల్లుపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మల్లుపల్లి గ్రామానికి చెందిన లావణ్య, నాగరాజు దంపతులు. వీరికి హరిక(8), హర్షవర్ధన్‌లు ఉన్నారు. హరిక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతుంది. రోజూలాగే భోజనం చేసి పూరి గుడిసెలో పడుకున్నారు. అర్ధరాత్రి సమయంలో నిద్రపోతున్న హరిక, లావణ్యలను పాము కాటేసింది. లావణ్య కాలు మండటంతో లేచి పరిశీలించగా కాలిపై రెండు కాట్లు ఉండటాన్ని గమనించి భర్త నాగరాజును లేపి పాము కరిచిందని తెలపగా చిన్నారి హరిక భయంతో బయటకు పరుగులు తీసింది. పాము అక్కడే ఉండగా స్థానికులు పామును కొట్టి చంపారు. లావణ్యను వెంటనే నార్సింగిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చిన్నారి హరికను కూడా ఆసుపత్రికి రావాలని తండ్రి నాగరాజు తెలుపగా పాము కరవలేదు, ఆసుపత్రి అంటే భయం నేను రాను, అమ్మను తీసుకెళ్లు అని తెలిపింది. హరిక వారి బంధువుల ఇంట్లో పడుకుంది. ఉదయం తెల్లవారుజామున హరిక తీవ్ర అస్వస్థతకు గురికాగా కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే చిన్నారి మృతి చెందిందని వైద్యులు తెలిపారు. చిన్నారి హరిక కాలును పరిశీలించగా కాలుపై పాము కాట్లు ఉన్నాయని, శరీరమంతా విషం ప్రవహించి ప్రాణాలు కోల్పోయింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు. గ్రామంలో కేవలం నాలుగు ఇందిరమ్మ ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయని, నాకో ఇందిరమ్మ ఇళ్లు వచ్చుంటే నా బిడ్డ బ్రతికేదని తండ్రి రోదించిన అక్కడున్నవారిచేత కంటతడి పెట్టించింది. విషయం తెలుసుకున్న చిన్నశంకరంపేట మాజీసర్పంచి రాజిరెడ్డి రూ.5వేల ఆర్థికసహాయాన్ని అందించారు.

## హంతకుడికి యావజ్జీవ కారాగార శిక్ష

### మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**మెదక్ జులై 13 ప్రభాతవార్త :** మెదక్ ఒంటరిగా సంచరించే మహిళలను లక్ష్యంగా చేసుకుని ఆభరణాల కోసం దారుణ హత్యకు పాల్పడిన నింది తుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.25 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ. శ్రీనివాసరావు, తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ పట్టణానికి వచ్చిన బుజలి అనే మహిళతో కేతావత్ గోపాల్ అనే వ్యక్తి పరిచయం పెంచుకుని నమ్మకం కల్పించాడు. అనంతరం ఆమెను ఆటోలో శ్రీనివాస వైన్స్‌కు తీసుకెళ్లి మద్యం కొనుగోలు చేశాడు. అక్కడి నుంచి నర్సాపూర్ శివారులో ఆటో దిగి సమీప అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి మద్యం సేవించాడు. మహిళ మెడలో ఉన్న బంగారు ఆభరణాలపై కన్నేసిన నిందితుడు వాటిని దోచుకోవాలనే ఉద్దేశంతో ఆమెను హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యాడు.మహిళ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు 25032025న నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ లింగం మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు మహిళతో కలిసి వెళ్లిన ఆటోను గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను విచారించగా, అతడు వారిని దించిన ప్రాంతాన్ని చూపించాడు. అక్కడ అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టిన పోలీసులు కుళ్లిన స్థితిలో ఉన్న మహిళ మృతదేహాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తును వేగవంతం చేశారు. అప్పటి నర్సాపూర్ సీఐ జాన్‌రెడ్డి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేసి పక్కా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ సమర్థవంతంగా వాదనలు విని పించారు. అప్పటి నర్సాపూర్ సీఐ జాన్‌రెడ్డి సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేసి పక్కా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. నిందితుడు కేతావత్ గోపాల్‌పై నేరం రుజువైందని నిర్ధారించి, అతనికి జీవిత ఖైదుతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసు దర్యాప్తులో లైజనింగ్ అధికారి ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ హరిబాబు గౌడ్ సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా పక్కా ఆధారాలు సేకరించి సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి దర్యాప్తు అధికారి సీఐ జాన్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్, లైజనింగ్ బృందం, దర్యాప్తులో పాల్గొన్న పోలీసు అధికారులను ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.



మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన ఎస్సీ డిపార్ట్‌మెంట్ నేతలు

## మంత్రిని కలిసిన ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు

**కొండపాక, జూలై 13, ప్రభాతవార్త :** నాలుగు రోజుల క్రితం సిద్దపేట జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా నియమితులైన తప్పెట శంకర్ సోమవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి అశీర్వాదం తీసుకున్నట్లు కొమ్ము విజయ్ తెలిపారు. మానకొండూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాడిపల్లి రఘునర్థన్‌రెడ్డి, ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ కొమ్ము విజయ్‌కుమార్, జిల్లా వైస్ చైర్మన్‌లు కొతూరి నరహరి, బందమిది తిరుపతి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ ఆయన కలినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.

## వైఐఐఆర్‌ఎస్‌ను కొండపాకలోనే నిర్మించాలి

**కొండపాక, జూలై 13, ప్రభాతవార్త :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడిన్షియల్ స్కూల్ కాంప్లెక్స్(వైఐఐఆర్ఎస్)ను ఇతర మండలానికి తరలించే ప్రయత్నాలను విరమించుకొని కొండపాకలోనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతికి అఖిల పక్షం అధ్వర్యంలో వినతి పత్రం అందించారు. సోమవారం దుద్దెడ పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను వేసే కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఆమె వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు వినతిపత్రం అందించారు.అనంతరం అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ మా మండలానికి మంజూరైన ఎఐఐఆర్ఎస్‌ను కొండపాకలోనే నిర్మించాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణనికి స్థలాన్ని సైతం రెవెన్యూ అధికారుల కేటాయించారన్నారు. అంతేకాకుండా సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మిదుగా మార్చి 22న స్కూల్ నిర్మాణానికి శంకుస్థాన చేసి రూ॥ 200 కోట్లు కేటాయిస్తున్నట్లు కూడా ప్రకటించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను ఎట్టి పరిస్థితిలో ఇతర మండలానికి తరలించడానికి ఒప్పుకొమన్నారు. స్కూల్ నిర్మాణం కోసం పార్టీలకు అతీతంగా మన పిలల భవిష్యత్ కోసం, మండలంలో విద్యాభివృద్ధికి, ఈ ప్రాంత అభివృద్ధికి అందరం కలిసి పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం, యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మల్లన్న దేవాలయ హుండీ లెక్కింపు

### మల్లన్న స్వామి 47 రోజుల హుండీ ఆదాయం రూ.94,93,667

**కొమురవెల్లి, జూలై 13, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి 47 రోజుల హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. హుండీ ఆదాయం రూ.94,93,627 నగదు, 56 గ్రా॥600 మిల్లి గ్రాముల బంగారం, మిశ్రమ వెండి 003 కిలోలు 500 గ్రాములు, విదేశీ కరెన్సీ 32 నోట్లు వచ్చినట్లు ఈవో కె.సుధాకర్‌రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో శివరామ కృష్ణ భజన మండలి సమితి సేవ సభ్యులు, అధికారులు మారుతి, ఎన్. చంద్రశేఖర్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, సిబ్బంది, అర్చకులు, పోలీసు సిబ్బంది, ఎస్‌బిఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**నర్సాపూర్, జూలై 13, ప్రభాతవార్త :** మహిళను హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతోపాటు రూ. 25 వేల జరిమానా విధిస్తూ పీడీజె మెదక్ కోర్టు సోమవారం సంచలన తీర్పును వెలువరించింది. వివరాల్లోకి వెళితే... మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఎల్లారెడ్డిగూడ తండా గ్రామపంచాయతీ పరిధిలోని జయరాం తండాకు చెందిన మెగావత్ భుజాలి(52) నర్సాపూర్‌లో కొన్ని సంవత్సరాల క్రితం హత్యకు గురికావడం జరిగింది. అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా మహబూబానగర్ జిల్లా, అయ్యగారిపల్లి తండా గ్రామ పంచాయతీకి చెందిన కేతావత్ గోపాల్(54) హత్య చేసినట్లు గుర్తించడం జరిగింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను పరిశీలించి మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితుడికి సోమవారం జీవిత ఖైదుతోపాటు రూ. 25 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. కేసును ఛేదించడంలో, నిందితుడికి శిక్షపడడంలో పీపీ టి.వెంకటేష్, డీఎల్ ఆఫీసర్లు విట్టల్, ఎఫ్ఐఆర్ ఇష్యూడ్ ఎస్సై లింగం, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సీఐ జాన్‌రెడ్డి, ప్రస్తుత ఎస్‌హెచ్ఓ రంగాకృష్ణ సీఐ, సీడీఓ హరిబాబుగౌడ్ సహాయ సహకారాలు అందజేశారు.

## మద్యం మత్తులో గొడవచేస్తున్న వ్యక్తికి ఏడాది జైలుశిక్ష

**మునిపల్లి, జూలై 13 (ప్రభాతవార్త):** మద్యం మత్తులో గ్రామంలో అసౌకర్యం కల్గించినందుకు కోర్టు ఒక వ్యక్తికి జైలుశిక్ష విధించినట్టు ఎస్సై అరవింద్ తెలిపారు. మండలంలోని మగ్దుంపల్లి గ్రామానికి చెందిన దర్లపల్లి నర్సింలు(35) మద్యం మత్తులో గ్రామంలో గొడవ చేయడమేగాక శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడ్డాడన్నారు. ఈనేపథ్యంలో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టి, న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా, మార్నింగ్ కోడ్ మెజిస్ట్రేట్ లక్ష్మీకళ ఒక రోజు న్యాయ నిర్బంధం విధిం చారన్నారు. అనంతరం అతడిని కేంద్ర కారాగారం, సంగారెడ్డికు తరలించడం జరిగిందనని ఎస్ఐ అరవింద్ వివరించారు.

# గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు





మాట్లాడుతున్న హరీశ్‌రావు

**నారాయణఖేడ్, జూలై 13 ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన ఎస్ఐఆర్, డిజిటల్ సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అధ్యక్షత వహించగా, మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త డిజిటల్ సభ్యత్వ నమోదును బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామం, ప్రతి బూత్, ప్రతి ఇంటికి తీసుకెళ్లి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్ఠం చేయాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు మరచిపోలేరని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, పింఛన్లు, మౌలిక సదుపాయాల కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతులు,నిరుద్యోగులు, మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతోపాటు బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్, డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ప్రతి గ్రామంలో విజయవంతం చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, శశిధర్‌రెడ్డి, డీసీఎంఎస్‌సీ మాజీ చైర్మన్ శివకుమార్, రాష్ట్ర నాయకుడు బాలమల్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో 7 టన్నుల బెల్లం సీజ్

### వ్యాపారి వెంకటేష్‌పై కేసు నమోదు

**హుస్నాబాద్ రూరల్, జూలై 13, ప్రభాతవార్త :** పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఏడు టన్నుల బెల్లాన్ని ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. గుడుంబా తయారీకి సరఫరా అవుతున్న బెల్లం వ్యవహారంపై జరిపిన దర్యాప్తులో హుస్నాబాద్‌లో ఈ అక్రమ నిల్వలు వెలుగులోకి వచ్చాయి. స్టేషన్ ఘనపూర్ ఎక్సైజ్ సీఐ భాస్కరరావు కథనం ప్రకారం... జనగామ జిల్లాలో గుడుంబా తయారీ చేస్తున్న కొందరిని అదుపులోకి తీసుకుని విచారించగా, పట్టణంలోని కవిత ట్రేడర్స్‌కు చెందిన వెంకటేష్ నుంచి బెల్లం కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం అందిందని, దీంతో సిబ్బంది నాగులమ్మ ఆలయం సమీపంలో ఉన్న వ్యాపారి వెంకటేష్ నివాసంలో తనిఖీలు చేపట్టగా ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన ఏడు టన్నుల బెల్లాన్ని గుర్తించి సీజ్ చేశారని, సీజ్ చేసిన బెల్లాన్ని సోమవారం స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సీజ్ చేసిన బెల్లాన్ని స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

## చౌటకూరులో...

**చౌటకూరు, జులై 13, ప్రభాతవార్త:**
నులిపురుగు పిల్లల ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతుందని మాజీఎంపిపి అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రమైన చౌటకూరు లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఆల్బెండ జోల్ ట్యాబ్లెట్‌లను అందచేశారు. 1నుంచి 19ఏళ్ల వయసుగల పిల్లలందరూ అల్బెండజోల్‌మందుబిళ్లను విధిగావేయించుకునేందుకు తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని సూచించారు. మండలపరిధిలోని బొమ్మారెడ్డిగూడెంలోని గిరి జన బాలుర ఆశ్రమపాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ జైపాల్‌నాయక్ ఆల్బెండజోల్ మందుబిళ్లను వేశారు. కార్యక్రమంలో ఎంఈఓ అనురాధ, బస్తీ దవాఖాన డాక్టర్ హరిహరణ్, ఉపాధ్యాయులు, ఎఎన్ఎం రాముల మ్మ, ఆశావర్కర్లు సునీత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో...

**న్యాల్‌కల్, జులై 13, ప్రభాతవార్త:**
జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మం డలకేంద్రమైన న్యాల్‌కల్‌తోపాటు మండలపరిధిలోని మిర్జాపూర్(బి)గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఆధ్వర్యంలో మండలపరిధిలోని ఆయా గ్రా మాల్లోని పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందచేసి మాత్రలు వేసుకునేలాచేశారు. ఈసందర్భంగా ఎమ్ ఎల్ఎస్‌పి పి.శ్రీదేవి, ఎఎన్ఎం హేమమాలినిలు మాట్లాడుతూ నులిపురుగు ల నివారణతోనే పిల్లల ఆరోగ్యం అదుపులో ఉంటుందని, అందుకు 1నుంచి 19ఏళ్ల వయసుగలవారు విధిగా ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఆశావర్కర్లు పూలమ్మ, పారమ్మ, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నార్సింగిలో...

**నార్సింగి, జులై 13, ప్రభాతవార్త:**
నార్సింగి మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవా రం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వై.రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ గ్రేస్‌బాయి, ఎంఈఓ గంగుబాయి, సర్పంచ్ సుజాత, జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రవి చంద్ర, ఉపాధ్యాయబృందం పిల్లకు మాత్రలువేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ ఇతర అధికారులు మాట్లాడుతూ నులిపురుగులు అంటు వ్యాధి కాదని, కాని ఒకరు త్రాగిన నీటిని వేరేవారు తాగితే కూడా వచ్చే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బం ది, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో...

**సిర్గాపూర్, జులై 13, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని ఉన్నతపాఠశాలలో విద్యను అందుకుం టున్న విద్యార్థులకు సోమవారం ఆల్బెండజోల్‌మాత్రలను హెల్త్ సూపర్ వైజర్ ప్రేమలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌లు పంపిణీచేశారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల సమస్యలు వస్తాయని హెల్త్ సూపర్‌వైజర్ ప్రేమలత పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీ సంతోష్‌కుమార్, వరప్రకాష్, నాగభూషణం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో...

**జహీరాబాద్, జులై 13, ప్రభాతవార్త:**
నులిపురుగుల నివారణతోనే పిల్లల ఆరోగ్యం కాపాడవచ్చని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శైలజ, మున్సిపల్ వైస్‌చైర్మన్ కొత్తకాపు శిరీషసురేం దర్‌రెడ్డిలు అన్నారు. జాతీయ నులిపురుగులదినోత్సవం సందర్భంగా సోమ వారం పట్టణంలోని బాలికలు ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలువేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు వయసు కలిగిన పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను వైద్యసిబ్బందిద్వారా వేసుకోవాలన్నారు. నులిపురుగుల నివారణ తోనే పిల్లల ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ నామ స్రవంతిరవికిరణ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సోయల్, సిహెచ్‌వోలు రవికుమార్, మొగులయ్యలతోపాటు ఉపాధ్యాయులు విద్యా ర్థులు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో...

**గుమ్మడిదల, జులై 13, ప్రభాతవార్త:**
ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్యంగా ఉండడానికి పనిచేస్తాయని గుమ్మడి దల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ మధుకర్ తెలిపారు. నులి పురుగులనివారణ కార్యక్రమంలోభాగంగా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధి లోని మంబాపూర్, అనంతరం గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో మాత్రలను పిల్లలకు వేయించినట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో వివిధపాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, హెచ్ఈఓ శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పిలు భాగ్య లక్ష్మి, కళ్యాణి, సభా అఫ్రీన్, సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, మంజుల, ఎఎన్ఎంలు స్వరూప, వసుంధర, మణమ్మ, ఎస్తేర్, రత్న తదితరులు పాల్గొన్నారు.

## మొగుడంపల్లిలో...

**మొగుడంపల్లి, జులై 13, ప్రభాతవార్త:**
మొగుడంపల్లి మండలకేంద్రంలోని ట్రైబల్‌వెల్ఫేర్ పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలవైద్యాధికారి సింఫోనియా ఆధ్వర్యంలో విద్యార్థు లకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీచేసి వేయించారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ రాజు ముఖ్యఅతిథిగా హాజరుకాగా, పాఠశాల ప్రిన్సిపాల్ హిమాబిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలవైద్యాధికారి మాట్లా డుతూ, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జాతీయ నులిపురుగులనివారణ కార్యక్రమా న్ని విజయవంతంచేశారు.

## చిన్నశంకరంపేటలో...

**చిన్నశంకరంపేట, జులై 13, ప్రభాతవార్త:**
జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల వ్యా ప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు, కళాశాలలో సోమవారం నులిపురు గుల నివారణ మాత్రలను పంపిణీచేసినట్లు మండలవైద్యాధికారిణి సాయి సింధూ తెలిపారు. మండలంలో 56అంగన్‌వాడీలు, 53ప్రభుత్వ పాఠశా లలు, 5ప్రైవేటు పాఠశాలలు, 2ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 19 సంవత్సరాల లోపు వయస్సుగల విద్యార్థులు 8196మంది ఉన్నారని తెలి పారు. వారందరికి నులిపురుగు నివారణమాత్రలను అందించినట్లు మండల వైద్యాధికారిణి సాయిసింధూ తెలిపారు.

# విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ

**నాగల్‌గిద్ద, జులై 13, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని మోర్గిగ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాల, కళా శాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు అపెక్స్ ఆసుపత్రి సంగారెడ్డి సునీల్‌కుమార్ సహకారంతో సోమవారం విద్యార్థులకు స్టీల్ వాటర్‌బాటిల్ లను నారాయణఖేడ్ డిఎస్‌పి వెంకట్‌రెడ్డి, నాగల్‌గిద్ద ఎస్ఐ రామకృష్ణల చేతులమీదుగా అందచేశారు. ఈసందర్భంగా డిఎస్‌పి వెంకట్‌రెడ్డి మాట్లా డుతూ విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందచేయడం అభినందనీయమని సునీల్‌కుమార్‌ను కొనియాడారు.

### ఇతర పాఠశాలల్లో సైతం...

మండలపరిధిలోని మోర్గి గ్రామంతోపాటు, గోడెగం, షాపూర్ పాఠశాలల్లో విద్యార్థులకు వాటర్‌బాటిళ్లను పంపిణీచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ, సర్పంచ్ అన్నపూర్ణ, మాజీ ఎంపిటిసి సభ్యులు శంక రయ్యస్వామి, గున్న సంగమేశ్వర్‌గుప్త, చిలప్చెడ్ ఎంఈఓ విఠల్ తది తరులు పాల్గొన్నారు.

# హద్నూర్‌లో రైతులకు జిప్సమ్ అందచేత

**న్యాల్‌కల్, జులై 13, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలోని రైతు వేదికలో సోమవారం రైతులకు జిప్సమ్‌ను అందచేశారు. రైతులు జిప్సమ్‌ను వినియోగించే తీరుపై మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ సూచించారు. కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ యంఆర్ ప్రవీణ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి అవినాష్‌వర్మ, ఏఈఓ స్వాతి, రైతులు, నాయకులు జైపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మెటల్‌ంట సమ్‌దాన్, చాకలి మల్లన్న, సంగారెడ్డి, శబ్బీర్‌ఖాన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణకు ప్రతిజ్ఞ

–ప్రతిజ్ఞలో పాల్గొన్న మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పుట్టా నర్సింగరావు



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, జులై 13, ప్రభాతవార్త:**
నీటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు విలువైన సహజ వనరును అందించవచ్చని వక్తలు పేర్కొన్నారు. జల సంరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన "జల సంరక్షణ ప్రతిజ్ఞ" కార్యక్రమంలో ప్రజలందరూ నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రతిజ్ఞచేశారు. ఈసందర్భంగా నీటిని సమర్థవంతంగా వినియోగించడం, ప్రతి నీటిబొట్టును విలువైనదిగా భావించి సంరక్షించడం, నీటి పొదుపు పద్ధతులను పాటించడం, ఇతరులను కూడా జల సంరక్షణకు ప్రోత్సహించడం, సీసాల్లో మిగిలిన నీటిని మొక్కలకు వినియోగించడం, కుళాయిల లీకేజీలను వెంటనే మరమ్మతు చేయించడం, షవర్‌కు బదులుగా బకెట్‌తో స్నానం చేయడం, అవసరం లేని సమయంలో కుళాయిలను మూసివేయడం, వర్షపునీటి సంరక్షణ పద్ధతులను అమలు చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్‌రావు, పటాన్‌చెరు నియోజకవర్గ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడమటి మహిపాల్‌రెడ్డి, పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మండలి తులసీదాస్, కౌన్సిలర్ కత్తుల రమేష్, తుడం శ్రీనివాస్, నర్సింలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్



ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ పి.దశరథ్

**జహీరాబాద్, జులై 13, ప్రభాతవార్త:**
మండలంలోని బూచినేని గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ సర్వే కార్యక్రమాన్ని సోమవారం తహసీల్దార్ పి.దశరథ్ సందర్శిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కేంద్రంలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్య క్రమాన్ని పరిశీలించారు. ఇంతవరకు గ్రామంలో పూర్తిచేసిన ఎస్ఐఆర్ కార్య క్రమ వివరాలను బిఎల్‌ఓల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమానికి సమయం దగ్గరపడు తున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని మరింత వేగం పెంచాలని బిఎల్‌ఓలను పంచాయతీ సెక్రెటరీలను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్క ఓటరు ఎన్యూ మరేషన్ ఫారాలను నింపి బిఎల్‌ఓలకు అందజేయాలని, ప్రజలకు సూచిం చారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రతి ఒక్కరు ఓటు కోసం దరఖాస్తుచేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

# తమ్మలిసంఘం బలోపేతానికి కృషిచేస్తా

–ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రామప్ప



నూతన కమిటీని ఏర్పాటు చేసిన దృశ్యం

**గుమ్మడిదల, జులై 13, ప్రభాతవార్త:**
ఉమ్మడి మెదక్ జిల్లాలో తమ్మలి సంఘం బలోపేతానికి కృషిచేస్తానని ఆ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రామప్ప తెలిపారు. సోమవారం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వీరభద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర కమిటీ సూచన మేరకు దానిని కచ్చితంగా పాటిస్తామని ఆయన స్పష్టం చేశారు. తమ్మలిసంఘం అభివృద్ధికి ఎల్లవేళలా తమకార్యవర్గం పనిచేస్తుం దని ఆయన తెలిపారు. ఆర్థిక లావాదేవీల విషయంలో ఎటువంటి సమస్య తలెత్తకుండాచూస్తామని ఆయన అన్నారు. సమావేశంలో రాష్ట్రకమిటీ సభ్యు లు, అధ్యక్షులు వటపత్రసాయి, బాబన్న, సుధాకర్, ఉపాధ్యక్షుడు విజయ, న్యాయసలహాదారులు సాహితీ, జయశ్రీ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పేట పాత్రికేయ సంఘం అధ్యక్షునిగా చంద్రంగౌడ్

**చిన్నశంకరంపేట, జులై 13, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట మండల నూతన పాత్రికేయసంఘం అధ్యక్షునిగా సంది గారి చంద్రంగౌడ్ ఎన్నికైనట్లు సీనియర్ పాత్రికేయులు వెంకన్నబాబు తెలిపారు. అధ్యక్షునిగా చంద్రంగౌడ్, గౌరవ అధ్యక్షునిగా వెంకన్నబాబు, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి యాదగిరి, ఉపాధ్యక్షులుగా నరేందర్, అరుణ్, గిర్కల యాదగిరి, ప్రత్యేక సలహాదారులుగా సుధాకర్, ప్రభాకర్, కోశాధి కారిగా నరేష్, కార్యదర్శిగా సందీప్, సభ్యులుగా దేవరాజ్, సంతోష్‌గౌడ్, అంజాగౌడ్, కృష్ణగౌడ్, ప్రవీణ్‌కుమార్, మురళి, నవీన్‌కుమార్, భూమయ్య, లక్ష్మణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా ఎన్నికైన చంద్రంగౌడ్ మాట్లాడుతూ, పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఆయన తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మొగిపురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

--పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



వరి నారును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి, శాస్త్రవేత్తలు

**జగదేవ్‌పూర్, జులై 13, ప్రభాతవార్త:**
రైతులు వరి సాగుకు ఏర్పాటుచేసిన వరి నారులో మొగిపురుగు ఉధృతంగా ఉందని, వాటి నివారణకు రైతులు వెంటనే వేపనూనెను పిచికారి చేయాలని జిల్లా వ్యవసాయాధికారిణి స్వరూపరాణి, తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం సిద్దిపేటశాస్త్రవేత్త డాక్టర్ పల్లవి అన్నారు. సోమవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని అలిరాజపేటగ్రామంలో రైతులు సాగుచేస్తున్న వరి, పత్తి, మొక్క జొన్న పంటలను మండలవ్యవసాయాధికారి యు.వసంతరావుతో కలిసి క్షేత్ర స్థాయిలోపరిశీలించగా, వరినారులో మొగిపురుగు ఉధృతంగా ఉన్నట్లు గమ నించారు. మొక్కజొన్నపంటలో కత్తెరపురుగు, కాండంతొలుచుపురుగు, పత్తి పంటలో రసంపీల్చే పురుగులు, పచ్చదోమ, పేనుబంక, పిండినల్లి ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత పరిస్థితుల్లో పురుగుల ఉధృతినుంచి పంటలను రక్షించేందుకు ముం దస్తుగానే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మెంబర్ బ్రహ్మచారి, అలిరాజపేటగ్రామ రైతులు బాపురెడ్డి, కిష్టయ్య, రైతువిజ్ఞాన కేంద్రం విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని బలోపేతంచేసే కార్యక్రమమే సర్

–బిజెపి అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్‌రావు

**జగదేవ్‌పూర్, జులై 13, ప్రభాతవార్త:**
ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతంచేసే కార్యక్రమమని బిజెపి అధికారప్రతినిధి కప్పర ప్రసాద్‌రావు పేర్కొన్నారు. సోమవారం వారి స్వగ్రామ మైన జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో జరుగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా తమ కుటుంబవివరాలను అధికారులకు సమర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలసంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను అందజేసి ఓటు హక్కును కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కురుమసంఘం నాయకులు బింగి స్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు, బిజెపిపార్టీ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను వెంటనే అమలు చేయాలని సిఐటియు డిమాండ్

**నిజాంపేట్, జులై 13, ప్రభాతవార్త:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని అన్ని పారిశ్రామికప్రాంతాల్లో పని చేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ప్రగతినగర్‌లోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడారు. కార్మిక సంఘాల కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్మికచట్టాలను ఉల్లంఘిస్తున్న పరి శ్రమల యాజమాన్యాలపై కార్మిక శాఖ అధికారులు కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ సమా వేశంలో సీఐటీయూ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ వెంకట రామయ్య, మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు వెంకట్రాజ్యం, జిల్లా సహాయ కార్యదర్శి లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యుడు రాథోడ్ సంతోష్, మండల నాయకులు నాగభూషణ్, స్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాచుపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**నిజాంపేట్, జులై 13, ప్రభాతవార్త:**
చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల నేపథ్యంలో నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బాచుపల్లి పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు. మల్లంపేట్, ఏసీటైర్స్, శ్రీహోమ్స్, ప్రణీత్, రిసీనియా, గోతిక్ ఫీడర్ల పరిధిలో నిర్వహణపనులు చేపట్టనున్నం దున విద్యుత్‌లో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కారణంగా కేఆర్‌సీఆర్ హరిత వనం కాలనీ, బ్లాక్ డైమండ్ కాలనీ, కేవీఆర్ రెయిన్‌బో కాలనీ, శ్రీహోమ్స్, నందనవనం కాలనీ, గోతిక్, రిసీనియా, ప్రణీత్ అంటిల్లా ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకుని టీజీఎస్‌పీడీసీఎల్‌కు సహకరించాలని బాచుపల్లి విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ ఎ. శశిధర్ విజ్ఞప్తి చేశారు. నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు వెల్లడించారు.

# నేడు నిజాంపేట్‌లో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**నిజాంపేట్, జులై 13, ప్రభాతవార్త:**
నేడు నిజాంపేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు వెల్లడించారు. ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు 11 కేవీ వజ్ర నిర్మాణ్, వజ్ర నిర్మాణ్–2 ఫీడర్ల పరిధిలో నిర్వహణ పనులు చేపట్టనున్నారు. ఈ సమయంలో వజ్ర ప్రతీక్ అపార్ట్‌మెంట్స్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. అలాగే ఉదయం 10:30 గంటల నుంచి 11:00 గంటల వరకు 11 కేవీ న్యూశ్రీనివాసకాలనీ ఫీడర్‌పరిధిలో నిర్వహణపనులు నిర్వ హించనున్నందున సర్వే నంబర్–191, ఎన్టీఆర్ నగర్, శ్రీనివాస కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు 11 కేవీ పాండురంగ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనులు చేపట్టనున్నారు. ఈ సమయంలో రెడ్డి అవెన్యూ, జర్నలిస్టు కాలనీ, సిరి బాలాజీ టవర్స్, ఆదిత్య లగూన్, రిసీనియా బిల్డర్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, నిర్వహణ పనులు పూర్తయ్యే వరకు వినియోగదారులు సహకరించాలని, అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని నిజాంపేట్ విద్యుత్ శాఖ ఏఈ విజ్ఞప్తిచేశారు.

# ప్రజావాణిలో డ్రైనేజీ సమస్యపై వినతి

**కొంపల్లి, జులై 13, ప్రభాతవార్త:**
కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) సర్కిల్–56 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం ఒక వినతిపత్రం అందింది. ప్రజావాణిలో దూలపల్లి శ్రీనివాస నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు వినతిపత్రం సమర్పించారు. సమస్యను శాశ్వతం గా పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని అధికారులదృష్టికి తీసుకువచ్చారు. వినతిని పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ డి.లావణ్య సంబంధితశాఖ అధికా రులకు వెంటనే పంపించి, సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని పారదర్శకంగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలసమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం సమర్థ వంతమైన వేదికగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

–కలెక్టర్ మను చౌదరి

**జీడిమెట్ల, జులై 13, ప్రభాతవార్త:**
ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్‌నగర్ వార్డు కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా బీఎల్‌వోలతో మాట్లాడిన ఆయన, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, పూరించిన ఫారాల స్వీక రణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఓటర్లకు ఫారాల నింపే సమయంలో తలెత్తే సందేహాలను నివృత్తి చేస్తూ, సరైన అవగాహన కల్పించాలని, ఫారాల స్వీకరణతో పాటు వాటిని వెంటనే డిజిటలైజేషన్ ప్రక్రియలో నమోదుచేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. ఇంటివద్ద అందుబా టులో లేని ఓటర్ల వివరాలను వెంటనే సంబంధిత సూపర్‌వైజర్లకు తెలియజే యాలని సూచించారు. రోజువారీ లక్ష్యాలను పూర్తిచేసేలా కార్యాచరణ రూపొం దించి సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. అనంతరం కొంపల్లిలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్, డిజిటలైజేషన్ ప్రక్రియలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలను సరైన విధంగా ఎలా పూరించాలో వివరించి అవగాహన కల్పించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ మను చౌదరి సూచించారు.

# బాధ్యతలు చేపట్టిన ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు

**చాంద్రాయణగుట్ట, జులై 13, ప్రభాతవార్త:**
రాజేంద్రనగర్‌జోన్ చాంద్రాయణగుట్ట డివిజన్‌లోని చాంద్రాయణగుట్ట పోలీసుస్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా ఆర్.రవిందర్, ఫలక్‌నుమా డివి జన్‌లోని ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్‌గా ఎం.అప్పలనాయుడు బాధ్యతలు చేప ట్టారు. చాంద్రాయణగుట్టలో పనిచేస్తున్న ఆర్.గోపి రాష్ట్రసచివాలయం సెక్యూ రిటీ విభాగానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో స్పెషల్ బ్రాంచ్‌లో ఉన్న ఆర్.రవిందర్‌ను నియమించారు. ఫలక్‌నుమాలో పనిచేస్తున్న ఇ.జంగయ్య స్పెషల్‌బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కొత్త ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ స్టేషన్‌పరిధిలో శాంతిభద్రల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. నూతన ఇన్‌స్పెక్టర్లకు ఆయాస్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది తదితరులు శుభాకంక్షలు తెలియజేశారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కృషి : రమేష్ నాయక్

**సంజీవరెడ్డినగర్, జులై 13, ప్రభాతవార్త:**
విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కాంగ్రెస్‌పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆదివాసీ కాంగ్రెస్–సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్ అన్నారు. సోమవారం సం జీవరెడ్డినగర్‌లోని శ్రీసూర్య జూనియర్ కాలేజీలో ఆయన ఆధ్వర్యంలో "చాత్రోన్ కి గూంజ్ – విద్యార్థి గర్జన" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులతో ముఖాముఖి సమావేశమై వారి సమ స్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, పోటీపరీక్షల నిర్వహణ, నిరుద్యోగం, ఉన్నత విద్య అవకాశాలపై విద్యార్థులతో విస్తృతంగా చర్చించారు. ఈసందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ ఘటనలకు బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలుచేపట్టాలని డిమాండ్‌చేశారు. విద్య హక్కు, ఉద్యోగం హక్కు, యువత హక్కు అనే లక్ష ్యంతో కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల తరఫున పోరాటం కొనసాగిస్తుందని, వారి భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నగర కాంగ్రెస్ నాయకులు మహేష్ కాసుల, రవి గౌడ్, మందుల నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు శశి, గౌస్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

# రైజింగ్ తెలంగాణ సీఎస్ఆర్ అవార్డ్సుకు సంజయ్ జాజుకు ఆహ్వానం

**ముషీరాబాద్, జులై 13, ప్రభాతవార్త:**
రైజింగ్ తెలంగాణ సీఎస్ఆర్ అవార్డ్స్–2026కు తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సంజయ్ జాజూను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈమేర కు సోమవారం నారి నిర్మాణ్ ఫౌండర్ ఛైర్మన్ మాదిరెడ్డి జగన్నాధం నారి నిర్మాణ్ ప్రతినిధి బృందంతో కలసి సంజయ్ జాజూను కలిసి రైజింగ్ తెలంగాణ సీఎస్ఆర్ అవార్డ్స్–2026 కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానపత్రికను అందచేశారు. ఈసందర్భంగా నారి నిర్మాణ్ సంస్థ చేప డుతున్న సామాజిక, ప్రజాసంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తెలం గాణలో సామాజిక బాధ్యత రంగంలో విశిష్ట సేవలందిస్తునన సంస్థలు, పారిశ్రామికవేత్తలు, సామాజికసేవకులను ఒకేవేదికపై సత్కరించే లక్ష్యం తో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారి నిర్మాణ్ చేపడు తున్న సామాజిక సేవాకార్యక్రమాలను సంజయ్‌జాజు అభినందించి, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసా గించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వర్‌గౌడ్, హర్యాస్ మీడియా మేనే జింగ్ డైరెక్టర్ పవిత్ర మాధిరెడ్డి, నారి నిర్మాణ్ మేనేజింగ్ డైరెక్టర్ పవన్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రావుని సన్మానించిన రామచంద్రరావు...

**కెపిహెచ్‌బి కాలనీ, జులై 13, ప్రభాతవార్త:**
వివేకానందనగర్ డివిజన్ భాగం బిజెపి కార్యాలయం పునః ప్రారం భోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామ్‌చందర్‌రావు ఇటీవలే రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధిగా నియమితులైన ఏ.గోపాల్‌రావుని శాలువాతో సత్క రించి శుభాకాంక్షలు తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిజెపిపార్టీని బలోపేతంచేసి రానున్న ఎన్నికల్లో విజయాన్ని కృషి చేయాలని ఈ సందర్భంగా రామచంద్రరావు సూచించారు.

# సర్‌ను విజయవంతం చేయడంలో ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలి

–బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, జులై 13, ప్రభాతవార్త:**
కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతినాయకుడు బాధ్యతగా వ్యవహరించాలనీ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంపై కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులతో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌ల వారీగా బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ) పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, ఇంటిం టికీ ఓటర్ ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, అర్హులైన ప్రతి ఓటరుకు ఫారమ్ అందేలా బ్లాక్, డివిజన్ అధ్యక్షులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. సర్ కార్యక్రమం పూర్తయ్యే వరకు ప్రతి డివిజన్ అధ్యక్షుడు తన పరిధిలోని ప్రతి బూత్‌ను స్వయంగా సందర్శించి, ఓటర్ ఎన్యుమరేషన్ ఫారమ్‌లు ప్రతి ఇంటికి, ప్రతి ఓటరుకుచేరేలా చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే సంబం ధిత ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేసి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా కృషి చేయాలని బండి రమేష్ సూచించారు.

# ఎంక్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, జులై 13, ప్రభాతవార్త:**
కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానందనగర్‌లో గల వడ్డేపల్లి ఎంక్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను మాధవరం కృష్ణారావు అభినందించారు. ఈసందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షులు పిఎస్ఆర్కే భగవాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో రాణిస్తూ సంక్షేమంకోసం నిరంతరం పాటుపడుతున్న పీఎస్ఆర్కే భగవాన్ రెండో సారి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమని అన్నారు. ఈసంద ర్భంగా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో కృష్ణారావుతోపాటు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, వడ్డేపల్లి ఎన్క్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌సభ్యులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి పాల్పడిన పాత నేరస్థుడి అరెస్ట్

–5లక్షల4వేల900 రూపాయలు స్వాధీనం

**గన్‌ఫౌండ్రి, జులై 13, ప్రభాతవార్త:**
వ్యాపారవేత్త వద్ద డ్రైవర్‌గా కొనసాగుతున్న ఓపాతనేరస్థుడు ఏకంగా 5 లక్షల50వేల నగదును తస్కరించి తప్పించుకు తిరుగుతుండగా సుల్తాన్ బజార్ పోలీసులు చాకచక్యంగాఅదుపులోకి తీసుకుని 5లక్షల4వేల 900 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ నరేష్, డిఐ ధర్మారావుతో కలిసి సుల్తాన్‌బజార్ ఎసిపి మట్ట య్య మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌జిల్లా నవాబ్‌పేట మండలం చౌదూర్ గ్రామానికి చెందిన కుతాడి హరికుమార్(34), వ్యాపారవేత్త దయారామ్ ప్రజాపత్‌వద్ద డ్రైవర్‌గా కొనసాగుతున్నాడు. అయితే ఈనెల 9వ తేదిన కోఠి బ్యాంకుస్ట్రీట్ వద్ద యాజమాన్ని షాపింగ్‌వెళ్లాడు. కారులో ఉన్న 5 లక్షల50వేల రూపాయలను దొంగతనం చేసి ఉడాయించాడు. షాపింగ్‌కు వెళ్లి తిరిగివచ్చి కారుడ్రైవర్ హరికుమార్ కనిపించకపోవడంతో యజమాని ప్రజాపత్ పలుసార్లుఫోన్ చేసిన స్పందిచక పోవడంతో ఫోన్ స్వీచ్‌ఆఫ్ చేసుకున్నాడు. చేసేది ఏమిలేక ప్రజాపత్ సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయమై లిఖితపూర్వంగా ఫిర్యాదుచేశారు. పోలీసులు కేసు నమోదుచేసుకుని హరికుమార్ కోసం గాలింపుచేశారు. ఎట్టకేలకు షాద్ నగర్ బస్‌స్టాండ్‌లో పట్టుబడిన హరికుమార్‌ను వెంటనే తీసుకుని స్టేషన్ కు వచ్చి విచారించగా అతనిపై పలు పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదై ఉన్నట్లు తెలిసింది. అతనివద్ద 5లక్షల4వేల900 రూపాయలను స్వాధీ నం చేసుకున్నారు. న్యాయస్థానంలో హాజరుపర్చగా రిమాండ్‌కు తరలిం చారు. ఈకేసును సుల్తాన్‌బజార్‌పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. ఇన్‌స్పె క్టర్లు నరేష్, ధర్మారావు, ఎస్ఐ సాయినాథ్‌లను ఎసిపి మట్టయ్య అభినందించారు.




సర్ ప్రక్రియను పరిశీలిస్తున్న బుస్స రాజశేఖర్

## సర్ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్

**చిన్నకోడూరు, జూలై 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్ద కోడూరులో బూత్ నంబర్లు 206,207లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపిడివో అధికారులతో కలిసి బూత్‌లను సందర్శించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు, డూప్లికేట్ ఓట్ల తొలగింపు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం ఎఎంసి వైస్ చైర్మన్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదు కావాలన్నారు. ఎన్నిక సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ వినోద్, నాయకులు బంక చిరంజీవి, శ్యామలసంతు, కరుణాకర్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## వర్షపు నీటి సంరక్షణ అందరి బాధ్యత

### హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్



పారిశుధ్య కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మల్లిఖార్జున్‌గౌడ్

**హుస్నాబాద్ రూరల్, జూలై 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'క్యాచ్ ద రైన్' కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ కమిషనర్ టి.మల్లికార్జున్‌గౌడ్ సోమవారం కంపోస్ట్ షెడ్ వద్ద పారిశుధ్య సిబ్బందితో వర్షపు నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ ప్రాముఖ్యతను వివరించి, వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని తెలిపారు. పట్టణ ప్రజలకు రైన్ వాటర్ హార్వెస్టింగ్ విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రతి ఇంటిలో వర్షపునీటి సంరక్షణ చర్యలు చేపట్టేలా ప్రోత్సహించాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, జవాన్లు శ్రీకాంత్, నవీన్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రిస్క్రిప్షన్ లేకుండా హెచ్‌వన్ డ్రగ్స్ అమ్మకాలు

### డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ.. నటరాజ్ సర్జికల్‌పై చర్యలు



తనిఖీ నిర్వహిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్

**సిద్దిపేట అర్బన్, జూలై 13, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా హెచ్‌వన్ డ్రగ్స్ అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారంతో సోమవారం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వినయ్‌సుస్మి నిర్వహించిన తనిఖీల్లో నటరాజ్ సైంటిఫిక్ అండ్ సర్జికల్ షాపులో నిబంధనలు ఉల్లంఘించినట్లు వెలుగులోకి వచ్చింది. తనిఖీల సందర్భంగా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు విక్రయించడం, అలాగే సరైన బిల్లులు జారీచేయకుండా మందులు అమ్ముతున్నట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వినయ్ సుస్మి గుర్తించి పై అధికార ఎడి రాజుకు రిపోర్టు అందించారు. నిబంధనలు ఉల్లంఘించిన నటరాజ్ సైంటిఫిక్ అండ్ సర్జికల్‌కు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టంలోని నిబంధనలమేరకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఎడి రాజు తెలిపారు. నోటీసుకు నటరాజ్ సర్జికల్ నుంచి 7 రోజులలో వివరణ అందిన తర్వాత తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రిస్క్రిప్షన్ అవసరమైన మందులను వైద్యుల చీటి లేకుండా విక్రయించడం చట్ట విరుద్ధమని.. అన్ని మెడికల్ షాపులు తప్పనిసరిగా బిల్లులు జారీ చేయడంతో పాటు ఔషధ విక్రయ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని హెచ్చరించారు.

## రైతులకు కాళేశ్వరం నీళ్లు ఇవ్వాలి



రక్తదానం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, జూలై 13, ప్రభాతవార్త :** కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే....రైతుల పంట పొలాల్లో కెసిఆర్, హరీష్‌రావులను కోసి వాళ్ల రక్తం చల్లాలి అన్న సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యాలకు నిరసనగా సోమవారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేవంత్ రక్త దాహర్తికి బిఆర్ఎస్ శ్రేణులు రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 యూనిట్ల రక్తాన్ని సేకరించి సిఎం రేవంత్‌రెడ్డి ఇంటింటికి పంపించారు. కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రైతులకు సాగు నీరు ఇవ్వాలని లేని పక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండం సంపత్ రెడ్డి, సాయిరాం,, కాముని శ్రీనివాస్, కోల రమేష్‌గౌడ్, రవీందర్, శ్రీకాంత్ గౌడ్ జంగిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు కోల్పోకుండా జాగ్రత్త పడాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి

**జహీరాబాద్, జూలై 13 ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరు ఎస్ఐఆర్ ఫారాలు నింపి తమ ఓటు హక్కు కోల్పోకుండా కాపాడుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఈ నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దిడ్గి, సత్వర్, తుమ్కుంట గ్రామలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి ఏజెంట్లు బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, 2002 ఓటర్ల డేటా మ్యాపింగ్, సవరణలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన వివరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాములు, కొత్తూర్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్, దిడిగి సర్పంచ్ సోమప్ప,సొసైటీ వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్, సీనియర్ నాయకులు నర్సింహులు సత్వార్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, తుంకుంట గ్రామ అధ్యక్షుడు సుధాకర్ మరియు బీఎల్వోలు, బీఎల్‌ఏలతో పాటు పలువురు గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్ల పరిసరాల్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలన్నారు. వారానికి కనీసం ఒకసారి ఫాగింగ్ నిర్వహించాలన్నారు. శానిటేషన్ డ్రైవ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు స్పెషల్ ఆఫీసర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. హాస్టళ్లు, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వనమహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి శాఖ తప్పనిసరిగా పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ అందేలా ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు యూనిఫాంలు సకాలంలో అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డిఆర్వో నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భవ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతులు

### కుంట పూడిక తీయనివ్వకుండా అడ్డంకులా...!?

## నీటి నిల్వ పెంచి భూగర్భ జలాలు కాపాడాలి

**హుస్నాబాద్ టౌన్, జూలై 13, ప్రభాతవార్త :** పట్టణంలోని మహమ్మదాపూర్ రోడ్డులోఉన్న చిన్న కుమ్మరికుంట కబ్జాకు గురవుతోందంటూ సోమవారం స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 81లో ఉన్న ఈ కుమ్మరి కుంట విస్తీర్ణం ఒక ఎకరం 12 గుంటలు కాగా, కొంతకాలంగా కొందరు వ్యక్తులు కుంట భూమిని ఆక్రమించి వ్యవసాయం చేస్తున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కుంటను పూడిక తీసి లోతుచేసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని ప్రయత్నిస్తే కొందరు వ్యక్తులు అడ్డుపడుతున్నారని, 2023 సంవత్సరం నుంచే కుంట ఆక్రమణలపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, కేవలం హద్దులు మాత్రమే గుర్తించారని, కుంట విస్తీర్ణం, సర్వే వివరాలు తెలిపే సూచిక బోర్డును ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుంటను వెడల్పు చేసి పూడిక తొలగిస్తే వర్షపు నీరు నిల్వ ఉండి భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు పేర్కొన్నారు. ప్రస్తుతం పరిసర ప్రాంతాల్లో రైతులు ఎన్ని బోర్లు వేసినా సరిపడా నీరు అందడం లేదని, కుంట అభివృద్ధి చేస్తే భూగర్భ జలాల మట్టం పెరిగి వ్యవసాయానికి మేలు జరుగుతుందని చెప్పారు.అయితే కుంట పూడిక తొలగింపు పనులకు కొందరు అడ్డంకులు సృష్టిస్తూ ప్రజా ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుమ్మరి కుంటకు హద్దులు, విస్తీర్ణం వివరాలతో కూడిన సూచిక బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు కుంట పూడిక తొలగింపునకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కుంట భూమి ప్రైవేటుపరం కాకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టి చెరువును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## కౌన్సిల్ తీర్మానాల పనులను నిరక్ష్యం చేయొద్దు

### కమిషనర్ సృజనకు మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి వినతి

**అమీన్‌పూర్ జూలై 13 ప్రభాతవార్త :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి)లో విలీనమై, నూతనంగా ఏర్పడిన బీరంగూడ, అమీన్‌పూర్ డివిజన్లలో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి గత మున్సిపల్ కౌన్సిల్‌లో చేసిన తీర్మానాల పనులను వెంటనే చేపట్టాలని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అమీన్‌పూర్ పరిధిలో పర్యటించిన సిఎంసి కమిషనర్ సృజనని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, గతంలో కౌన్సిల్ ఆమోదించిన తీర్మానాలకు సంబంధించిన ఫైళ్లను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ... గతంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీగా ఉన్న సమయంలో స్థానిక కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అత్యవసర మౌలిక వసతుల కల్పన కోసం కౌన్సిల్ సమావేశాల్లో ప్రత్యేకంగా పలు తీర్మానాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే, ఈప్రాంతాలు కార్పొరేషన్‌లో విలీనమైనప్పటి నుండి ఆయా పనులను కొనసాగించకుండా అధికారులు నిరక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్‌లో విలీనం తర్వాత తమ డివిజన్ల పరిధిలో ప్రజలు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గతంలో ప్రజల అవసరాల నిమిత్తం ఆమోదించిన తీర్మానాలపై కమిషనర్ ప్రత్యేకంగా స్పందించాలని, పెండింగ్‌లో ఉన్న ఆయా పనులకు తక్షణమే నిధులు మంజూరు చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తులసివనంతో పాటు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వినతి పత్రం అందిస్తున్న మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి

## ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ

**మర్కుక్, జూలై 13 (ప్రభాతవార్త):** మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయ రికార్డులు, లైసెన్స్‌లను, స్టాక్ రిజిస్టర్లను, యూరియా విక్రయ విధానాన్ని పరిశీలించి డీలర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యూరియా విక్రయాలు తప్పనిసరిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారానే నిర్వహించాలని స్పష్టం చేశారు. వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున తక్కువ కాల వ్యవధి పంటలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని, నీటిని పొదుపుగా వినియోగిస్తూ వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. నకిలీ ఎరువులు, పురుగుమందుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాలలోనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ఆమెతో పాటు మండల వ్యవసాయాధికారి రాము ఉన్నారు.

## వివోఏలకు కనీస వేతనం అమలుచేయాలి

### వివోఏల సంఘం మండల అధ్యక్షుడు బిక్షపతిరెడ్డి

**జగదేవ్‌పూర్, జూలై 13 (ప్రభాతవార్త):** గ్రామాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘాల అభివృద్ధి కోసం గ్రామ స్థాయిలో నిరంతరం సేవలందిస్తున్న ఐకెపి వివోఏలకు ప్రభుత్వం కనీస వేతనం రూ.18వేలు అమలుచేయాలని జగదేవ్‌పూర్ మండల వివోఏల సంఘం అధ్యక్షుడు పడిదం బిక్షపతిరెడ్డి అన్నారు. సోమవారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయం ముందు నిరసన చేపట్టి తదనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏపిఎం నర్సయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతిరెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో మహిళల అభ్యున్నతికి, స్వయం సహాయకసంఘాల బలోపేతంకు నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ శ్రమను గుర్తించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రతి వివోఏకు రూ.18వేల కనీస వేతనం, రూ.10 లక్షల సాధారణ బీమా, ప్రతి గ్రామ సంఘానికి ఒక ట్యాబ్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆదాయం లేని గ్రామ సంఘాలకు రూ.25 లక్షల స్పెషల్ ఫండ్ ప్రభుత్వం అందించాలని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం గ్రామ స్థాయిలో తాము చేస్తున్న సేవలను గుర్తించి తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. డిమాండ్లను నెరవేర్చకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, సుదర్శన్, గందమల్ల శివదాస్, సంతోష్, శంకర్, మహేష్, రమేష్, వినోద, జాహెద, విజయ, రేణుక, సరళ, సరిత, అరుణ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ ఎస్ఐకు సన్మానం

**మర్కుక్, జూలై 13 (ప్రభాతవార్త):** ఇటీవల మర్కుక్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన యూనస్ అహ్మద్‌అలీని సోమవారం బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్ల మహేష్ తదితరులు ఉన్నారు.



ఎస్ఐని శాలువాతో సన్మానిస్తున్న మ్యాకల కనకయ్య

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### చేనేత సహకార సంఘం గజ్వేల్- ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు స్వర్గం రాజేశం



చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, జూలై 13 (ప్రభాతవార్త):** చేనేత కార్మికులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం అన్నారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ చేనేత సహకార సంఘంలో నూతన పాలకవర్గాన్ని దేవసాని కుటుంబసభ్యులు శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వర్గం రాజేశం మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా చేనేత సహకార సంఘంకు ఎన్నికలు లేక చేనేత సంఘం అభివృద్ధికి నోచుకోలేదని, రాష్ట్ర వ్యాప్తంగా నూలు వస్త్రాల తయారీ కుంటుపడిందని అన్నారు. కార్పోరేట్ కంపెనీలు రావడం వల్ల పేద చేనేత కార్మికులు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలుచేస్తున్న నేతన్న భరోసా, నేతన్న మిత్ర, నేతన్న పెన్షన్, నేతన్న పొదుపు పథకాలు, రూ.5 లక్షల ప్రమాద బీమా, ముడిసరుకులు నూలు, రసాయనాలు సబ్సిడీ నేత కార్మికులకు అందేలా చూస్తామన్నారు. చేనేత సహకార సంఘంలో సభ్యత్వాలను పెంచడంతో పాటు చేనేత అభివృద్ధికి మా పాలకవర్గం కట్టుబడి ఉంటుందన్నారు.

సిద్దిపేటజిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ అక్కారం, గజ్వేల్ పరిసర ప్రాంతంలో దేవసాని కుటుంబాలు 27 ఉన్నాయని, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘంలో 126 ఓటు హక్కు కలిగిన సభ్యులు ఉన్నారని తెలిపారు. పద్మశాలి సంఘంలో దేవసాని కుటుంబసభ్యులు చురుకుగా పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో దేవసాని హనుమాన్‌దాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు పూల సత్యం, ప్రధాన కార్యదర్శి ఎలగందుల రామచంద్రం, డైరెక్టర్లు దొంతుల ప్రసాద్, భాగ్యలక్ష్మి, పద్మశాలి కుల పెద్దలు ఆడెపు బాలచంద్రం, సిలువేరు బలరాం, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు, దేవసాని కుటుంబసభ్యులు నాగభూషణం, వాసుదేవ్, పోశెట్టి, భాస్కర్, దయానందు, సత్యానందు, హనుమాన్‌దాస్, సుధాకర్, శ్రీనివాస్, రాజారాం, ఓంప్రకాష్, వేణు, రవి, రాజేందర్, బాలరాజు, ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




ప్రజావాణిలో ఖాళీ బిందెలతో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## కాయిదంపల్లిలో నీటి కటకట

### మూడు నెలలుగా తిప్పలు.. ప్రజావాణిలో గ్రామస్తులు ఫిర్యాదు

**టేక్మాల్/అల్లాదుర్గం, జూలై 13,ప్రభాతవార్త:** మండలంలోని కాయిదంపల్లి గ్రామం ఎస్సీకాలనీలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. మూడు నెలలుగా తాగునీటి కోసం అల్లాడుతున్నా, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారానికి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీలో మూడు నెలలుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు కిలోమీటర్ల దూరం నడిచి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. నిత్యం నీటి కోసం పడరాని పాట్లు పడుతున్న కాలనీవాసులు, సర్పంచ్ గ్రామ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్లే తమకు ఈ దుస్థితి పట్టిందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి విషమించడంతో, కాలనీవాసులంతా సోమవారం ఖాళీ బిందెలతో ప్రజావాణికి తరలి వచ్చారు. తమ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి కష్టాలను వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వెంటనే నీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సమస్య తీవ్రతను గుర్తించి అధికారులు తక్షణమే స్పందించి, శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**సిద్దిపేట అర్బన్, జూలై 13,ప్రభాతవార్త :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలని...ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకూ హెల్త్‌కార్డులు ఇవ్వాలని కంట్రిబూషన్‌ను ప్రభుత్వమే జర్నలిస్టుల తరపున చెల్లించాలని టిడబ్ల్యూజెఎఫ్(తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్) బాధ్యులు గరిపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం డిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.హైమావతికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలన్నారు. రైల్వే పాసుల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ సభ్యులు రేవంత్‌కుమార్, భాస్కర్, ప్రేమ్,యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, కిష్టయ్య, యాదగిరి,జనార్ధన్, నర్సింలు, రాములు, చంద్రం, మోహన్, సంజీవ్, నరసింహారెడ్డి, శ్రీను, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కేరళ కళాకారిణి నృత్యప్రదర్శన

**టేక్మాల్, జూలై 13 ,ప్రభాతవార్త:** టేక్మాల్ ఆదర్శపాఠశాలలో స్పిక్ మాకే సంస్థ సౌజన్యంతో కూచిపూడి నృత్య ప్రదర్శన కనుల పండువగా జరిగింది. కేరళ రాష్ట్రానికి చెందిన కూచిపూడి నృత్యకారిణి లక్ష్మీరఘునాథ్ ప్రదర్శించిన శ్రీకృష్ణుని బాల్యలీలలు,యశోదమ్మ తనయుని నోటిలో సమస్త బ్రహ్మాండాన్ని దర్శించిన అద్భుత సన్నివేశం విద్యార్థులను ఆకట్టుకుంది. అనంతరం లక్ష్మీ రఘునాథ్ మాట్లాడుతూ కళాత్మక విద్యతో వ్యక్తిత్వ వికాసం ఎలా సాధ్యమవుతుందో వివరించారు. కూచిపూడి నృత్యంలోని మెళకువలను విద్యార్థులకు నేర్పిస్తూ, వారు అడిగిన పలు సందేహాలకు సమాధానాలిచ్చి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ సుంకరి సాయిలు మాట్లాడుతూ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల మేధస్సుకు, సృజనాత్మకతకు ఊతమిస్తాయన్నారు. అనంతరం కళాకారిణి లక్ష్మీ రఘునాథ్‌ను పుష్పగుచ్ఛం, శాలువాతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన

**హుస్నాబాద్ రూరల్, జూలై 13, ప్రభాతవార్త :** మండలంలోని మాలపల్లి గ్రామంలో రైతులకు ఆరుతడి పంటలసాగు, మేలురకం పత్తి విత్తనాల ఎంపికపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వెన్న స్వర్ణలత అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వ్యవసాయ అధికారులు రైతులకు పంటల నిర్వహణ, నూతన సాగు విధానాలు, అధిక దిగుబడులు సాధించే మార్గాలపై వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరుతడి పంటల సాగు చేపట్టాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద గ్రామ చెరువులో చేపల అభివృద్ధి నిధి (ఫిష్ ఫండ్) పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్నరాజు పరిశీలించారు. బిఎల్ఓ సరోజ, పంచాయతీ కార్యదర్శి దివ్య ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ పేర్ల నమోదు, సవరణ ప్రక్రియలను త్వరగాపూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు, గ్రామస్తులు, రైతులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**బెజ్జంకి, జూలై 13, ప్రభాతవార్త :** నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు వైద్యురాలు మాధురి తెలిపారు. నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో సర్పంచ్ బొల్లం శ్రీధర్, వార్డు సభ్యులతో కలిసి వైద్యురాలు మాధురి విద్యార్థులకు అల్బండోజల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్ టౌన్, జూలై 13 (ప్రభాతవార్త):** నులిపురుగుల నివారణ కోసం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్యాణ్‌కార్ నర్సింగరావు పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని 17వ వార్డులోగల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండుసార్లు 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు వరకు ఈ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. రక్తహీనత, బరువు పెరగకపోవడం, ఆకలి సరిగా లేకపోవడం, మలద్వారం వద్ద దురదగా ఉండడం, కడుపు నొప్పి వంటి లక్షణాలతో ఉంటే డాక్టర్ సలహాతో ఈ మందులు వేయడం వల్ల పిల్లల నుండి నులిపురుగు బయటకు వెళ్లిపోయి ఆరోగ్యంగా పెరగడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రవాడ బాలకృష్ణ, తాళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగాలు భర్తీ

### 232 దరఖాస్తుల పరిశీలన... ఐదు పాఠశాలలకు అభ్యర్థుల ఎంపిక

**హుస్నాబాద్ రూరల్, జూలై 13, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగాఉన్న క్రైమర్ ఇన్‌స్పెక్టర్, ఆయా పోస్టులను విద్యాశాఖ భర్తీ చేసింది. సీనియారిటీ, అర్హతల ఆధారంగా నిర్వహించిన కౌన్సెలింగ్ అనంతరం ఐదు పాఠశాలలకు మొత్తం 10 మంది అభ్యర్థులను ఎంపికచేసినట్లు మండల విద్యాశాఖ అధికారి బండారు మనీల తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి మొత్తం 232 దరఖాస్తులు అందగా, వాటిని పరిశీలించిన అనంతరం అర్హులైన వారిని ఎంపిక చేశామన్నారు. ఎంపికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఎంపిపిఎస్ పోతరెడ్డి పాఠశాలలో క్రైమర్ ఇన్‌స్పెక్టర్‌గా పెనుగు స్వాతి, ఆయాగా లోకే స్నేహ ఎంపికయ్యారు. ఎంపిపిఎస్ మాలపల్లిలో క్రైమర్ ఇన్‌స్పెక్టర్‌గా భోగం ఝాన్సీ, ఆయాగా కరుకాల అశ్విని ఎంపికయ్యారు. ఎంపిపిఎస్ పంపల్ల స్టేజ్‌లో క్రైమర్ ఇన్‌స్పెక్టర్‌గా తాడూరి జాహ్నవి, ఆయాగా నల్లపురం సుకన్య ఎంపికయ్యారు. ఎంపిపిఎస్ మహమ్మదాపూర్ పాఠశాలలో క్రైమర్ ఇన్‌స్పెక్టర్‌గా నీల జాన్సీ రాణి, ఆయాగా గందపు స్వప్న ఎంపికయ్యారు. ఎం.పి.పి.ఎస్ మడద పాఠశాలలో క్రైమర్ ఇన్‌స్పెక్టర్‌గా టోట అఖిల, ఆయాగా విజయలక్ష్మి ఎంపికైనట్లు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులు త్వరలోనే విధుల్లో చేరి పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సేవలు అందించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ నియామకాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సంరక్షణ, పర్యవేక్షణ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.

## పోచమ్మను దర్శించుకున్న మాజీమంత్రి

-ఆలయంలో తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక పూజలు



నల్ల పోచమ్మను దర్శించుకుంటున్న మాజీ మంత్రి హరీష్‌రావు

**మనూర్, జులై 13, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని బోరంచగ్రామంలో కొలువుదీ భక్తులతో నిత్యపూజ లందుకుంటూ భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న నల్ల పోచమ్మతల్లిని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సోమవారం దర్శించు కుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న హరీష్‌రావు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, నాయకులను ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ఆలయ అర్చకులు సిద్ధుస్వామి, నగేష్‌స్వామిలు వేదమంత్రాలు పఠిస్తుండగా తన్నీరు హరీష్‌రావు జహీరా బాద్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, చింత ప్రభాకర్, నారా యణఖేడ్, అందోల్, మెదక్ మాజీ ఎమ్మెల్యేలు మహారెడ్డి భూపాల్‌రెడ్డి, చంటి క్రాంతికిరణ్, శశిధర్‌రెడ్డి, జిల్లాపరిషత్ మాజీచైర్మన్ మంజుశ్రీ జై పాల్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మండల బిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు విఠల్ రావుపాటిల్, ఆలయసిబ్బంది శ్రీకాంత్‌రెడ్డి, కార్యకర్తలు సంగారెడ్డి, పండరి తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూరులో కాశీవిశ్వేశ్వరుడికి జలాభిషేకం

-వరుణుడు కరుణించాలని భక్తుల పూజలు

**చౌటకూరు, జులై 13, ప్రభాతవార్త:**

మండలకేంద్రమైన చౌటకూరులో శ్రీఅన్నపూర్ణాదేవితో కొలువున్న కాశీవిశ్వే శ్వరాలయంలో సోమవారం భక్తులు వరుణుడు కరుణించాలని వేడుకుంటూ శివుడికి జలాభిషేకం చేశారు. జులై మాసం గడిచిపోతున్నా ఆశించిన మేర వర్షాలు పడలేదని, పంటలు సాగు ఎలా అని, అన్నదాతల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారడంతో జేష్ఠమాసం చతుర్దశిని పురస్కరించుకుని ఉదయం నుండి మధ్యాహ్నం వరకు చిన్నాపెద్ద తేడాలేకుండా గ్రామస్తులు ప్రతి ఇంటి నుండి 5బిందెల చొప్పున నీటితో శివలింగానికి జలాభిషేకం చేశారు. జలాభి షేకం అనంతరం ఆలయావరణంలో ఊరేగింపుగా గ్రామశివారులోని కోమటి చెరువుకు చేరుకుని తూము వద్ద ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి వరదపాశం వండి వరుణదేవుడికి నైవేద్యం సమర్పించి పంటలు సాగుకు అనుకూలంగా వర్షాలు కురిపించాలని భక్తులు వేడుకున్నారు.

## మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఎర్ర శేఖర్



ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

**పుల్‌కల్, జులై 13, ప్రభాతవార్త:**

మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా సింగూర్ ఉపసర్పంచ్ ఎర్ర శేఖర్‌ను ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. మండలంలోని 19గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్‌లు మండలకేంద్రమైన పుల్‌కల్‌లో సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గోరిల్ల రమేష్(మిన్‌పూర్), సహాయకార్యదర్శులుగా సింగూరు శశికళ(పెద్దారెడ్డపేట), కాశగారి ప్రవీణ్ కుమార్(పుల్‌కల్), సలహదారులుగా నెనావత్ చాంప్లానాయక్ (లక్ష్మీనగర్) లను ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ సమక్షంలో మండలకమిటీని నియమించారు. రాష్ట్రంలో 1279మంది ఉప సర్పంచ్‌లు ఉన్నారని, ఉపసర్పంచ్‌లందరూ ఐక్యంగా ఉంటూ గ్రామాల అభివృద్ధికి చొరవచూడాలని రమేష్ సూచించారు.

## వాసర్‌లో సర్ ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్

**సిర్గాపూర్, జులై 13, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని వాసర్‌గ్రామంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను సోమవారం డిప్యూటీ తహసీల్దార్ హేమంత్‌కుమార్ పరిశీలించారు. గ్రామం లోని పిఎస్ నంబర్ 81లో 943మంది ఓటర్లకుగాను 645మంది, పిఎస్ నంబర్ 84లో 1025మందికి 650మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తయినట్లు డిప్యూటీ తహసీల్దార్ హేమంత్‌కుమార్ వివరించారు. కార్య క్రమంలో గ్రామసర్పంచ్ హన్మంత్, సునీల్‌లు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటును నిలిపివేయాలి




తహసల్ధార్ మాలతికి వినతిపత్రం అందిస్తున్న పూలపల్లి యాదగిరి

**చిన్నశంకరంపేట, జులై 13, ప్రభాతవార్త:**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మన్‌ను పనులను నిలిపివేయాలని కామారం గ్రామస్థులు తహసీల్ధార్ మాలతికి ఫిర్యాదు చేశారు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 165లో అన్ష్ ఇస్పాత్ పరిశ్రమవారు విస్తరణ పనులు చేపడుతున్నారు. పరిశ్రమ యజమాన్యం 44వ జాతీయ రహదారిని కలుపుతూ ఉన్న బిటి రహదారిని ఆనుకొని ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేస్తున్నారు. ఈరహదారివెంట వ్యవసాయ పొలా లకు, ఇతరపరిశ్రమల కూలీలు ప్రయాణిస్తూ ఉంటారు. పరిశ్రమ యాజ మాన్యం నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తు న్నారని, గతంలో మే 25న ఎంపీడీవో దామోదర్‌కు ఫిర్యాదుచేసినా, పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం తహసీ ల్ధార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్ధార్ మాలతికి ఫిర్యాదుచేశారు. ప్రమాదాలు జరుగకముందే అధికారులు పరిశ్రమపై చర్య లు తీసుకోవాలని గ్రామస్థులు, ప్రజలు కోరుతున్నారు.

## నస్తీపూర్ పాఠశాలను సందర్శించిన ఎంపిడివో



విద్యార్థులతో కలిసి భోజనంచేస్తున్న ఎంపిడివో శంకర్

**హత్నూర, జులై 13, ప్రభాతవార్త:**

హత్నూర మండలంపరిధిలోని నస్తిపూర్ ప్రాథమికపాఠశాలను సోమవారం హత్నూర ఎంపిడిఓ శంకర్ సందర్శించారు. అనంతరం రికార్డులు పరిశీ లించారు. విద్యార్థులతో కలిసి భోజనంచేశారు. ఉపాధ్యాయులు కూడా ప్రతి రోజు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, అక్షయపాత్ర నుండి వచ్చే భోజనం నాణ్యతాప్రమాణాలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ప్రధానోపా ధ్యాయులు లోకనాథం, ఉపాధ్యాయులు నరేష్, ప్రవళిక, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి రైతులపై శ్రద్ధ లేదు

-బిఆర్ఎస్ నాయకులపై తిట్లపురాణం విప్పితే ఊరుకునేది లేదు
-ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, జులై 13. ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీపై నిందలు వేయడం తప్ప రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతుల అభివృద్ధిపై ధ్యాస లేదని పేర్కొంటూ టిఆర్ఎస్ నాయకులపై తిట్లపురాణం విప్పితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హెచ్చరించారు. సోమవారం న ర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఎలకు సర్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సు నీతారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఖరీఫ్‌సీజన్లో నీళ్లుకావాలని అడిగితే బూ తు పురాణాలు తిడుతూ రైతుల రక్తంచల్లి పంటలు పండించుకోవాలనడం హాస్యాస్పదమన్నారు. అంతే గాక రైతుల పంటలకు నీళ్ల అడిగితే ఇటువంటి బూతు వ్యాఖ్యలు మాట్లాడడం రాష్ట్రచరిత్రలో ఎక్క డా చూడలేదన్నారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి నరుకుతాం, చంపుతాం అంటూ వ్యాఖ్యలు చేస్తే కొందరు నరహంతకులుగా మారుతున్నారన్నా రు. ఒక నరహంతకుడు ఆరుగురుని హత్యచేసిన సంగతి, అదేవిధంగా చిన్నారిపై అఘాయిత్యం చేసినవారిని మరిచి, వారిని అరెస్టుచేయకుండా బె యిలు ఇప్పించడంవంటివి చేయడం ముఖ్యమంత్రి కి సిగ్గుచేటు అన్నారు. రైతులకు నీళ్లుకావాలని అడి గిన బిఆర్ఎస్ నాయకులు కెటిఆర్, హరీష్‌రావు లను ముఖ్యమంత్రి తిట్టడం ఎంతవరకు సమం జసం అన్నారు? ఈ తిట్ల పురాణము మానుకొని ముఖ్యమంత్రి ఆరుగురిని హత్యచేసిన, చిన్నారిపై అఘాయిత్యం చేసిన హంతకులను కఠినంగా శిక్షిం చాలని ఎమ్మెల్యే డిమాండ్‌చేశారు.

**బిఎల్ఎలు ఓటరునమోదు కార్యక్రమంలో భాగస్వా ములు కావాలి: ఎమ్మెల్యే...**



బిఎల్ఎ అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

సర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణలో బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఎలు భా గస్వాములై ఓటరుజాబితాను పకడ్బందీగా నిర్వ హించే విధంగా చూడాలన్నారు. ప్రస్తుతం ఓటరు జాబితా సుమారు పట్టణాల్లో 50గ్రామాల్లో 40 శాతం వరకే పూర్తయిందని అన్నారు. ఈ బిఎల్ఎ లు ఓటరు జాబితా ప్రక్రియలో లేనివారి ఓట్లను తొలగించడం, దూరప్రాంతంలో ఉన్న ఓటర్లను సై తం నమోదు చేయించాలన్నారు. గ్రామాల్లో ప్రజ లకు ఓటరుజాబితాపై అవగాహన కలిగించి ఓటరు గా నమోదుచేసుకునేవిధంగా చూడాలన్నారు. అర్హు లైన ప్రతి ఒక్కరూ ఓటరుజాబితా సవరణలో ఎన్యూమరేషన్ ఫారాలను తప్పులులేకుండా సక్ర మంగా పూర్తిచేసి అధికారులకు ఇవ్వాలన్నారు. దీం తో దొంగ ఓట్లు నిర్మూలించబడతాయని, ఈ మేర కు బిఎల్ఎలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీచైర్మన్ చంద్రగౌడ్, జిల్లా మాజీ కోఆప్షన్ స భ్యులు మన్సూర్, మండలాల అధ్యక్షులు శేఖర్ రామాగౌడ్, రమణగౌడ్, నాయకులు సత్యంగౌడ్, పంబల బిక్షపతి, ఆంజనేయులుగౌడ్ నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## మాజీమంత్రికి స్వాగతంపలికిన బిఆర్‌ఎస్ నేతలు



మాజీమంత్రికి స్వాగత కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

**సిర్గాపూర్, జులై 13, ప్రభాతవార్త:**

నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్‌లో సోమవారం నిర్వహించిన బిఆర్ఎస్ ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనేందుకు హాజరైన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రావుపాటిల్, మాజీ ఎంపిపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ యూత్ నాయకులు కిరణ్‌రావుపాటిల్‌ల నేతృత్వంలో బిఆర్ఎస్‌నాయకులు ఘనంగా స్వాగతంపలికారు. బిఆర్ఎస్‌పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామని, సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేస్తామని, సర్ ప్రక్రయలో ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు నింపి బిఎల్ఓలకు అందచేసేలా తమవంతు సహకారం అందచేస్తామని నాయకులు మాజీమంత్రి హరీష్ రావుకు వివరించారు.

## చేనేత సహకారసంఘాల చైర్మన్‌లకు, డైరెక్టర్లకు సన్మానం

**నారాయణఖేడ్, జులై 13, ప్రభాతవార్త:**

నారాయణఖేడ్ జంటగ్రామమైన మంగళపేట్ మండలపరిధిలోని గ్రామమైన హనుమంతరావుపేటలో ఇటీవల ఏకగ్రీవంగా గెలిచిన చేనేత సహకారసంఘా ల చైర్మన్‌లకు డైరెక్టర్లకు సోమవారం శ్రీభక్తమార్కండేయ ఆలయంలో పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో శాలువా, మొమెంటోలతో ఘనంగా సన్మా నించారు. మంగళపేట్ సొసైటీకి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కూచిని ప్రకాష్, హనుమంతరావుపేట్ సొసైటీకి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ముత్యాల సాయిలు, డైరెక్టర్లకు నారాయణఖేడ్ పద్మశాలిసంఘం అధ్యక్షులు గున్నాల నర్సింలు, కోశాధికారి చిప్ప అనంతం, ఉపాధ్యక్షులు మెట్టు శ్రీని వాస్, సామల సంగన్న, జనరల్ సెక్రెటరీ గోస్కు శ్రీనివాస్, బాయిని శ్రీని వాస్, పేర్ల కేశవులు, రాములు ఆధ్వర్యంలో శ్రీభక్తమార్కండేయ ఆలయంలో కృష్ణచతుర్థి సందర్భంగా ప్రత్యేకపూజా కార్యక్రమాలు చేసిన అనంతరం వారి ని ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలిసంఘం మహిళా అధ్యక్షురాలు చిప్ప సరిత, ఉపాధ్యక్షులు కొక్కుల జోత్స, సామల సుజాత, కోశాధికారి అంబటి ఇందు, సభ్యులు స్వరూప, విజయలక్ష్మి, రూప తది తరులు పాల్గొన్నారు.

## నల్లవల్లిలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి ప్రజల సహకారం కోరిన అధికారులు

**గుమ్మడిదల, జులై 13, ప్రభాతవార్త:**

ఓటరుజాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్లవల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీపీఓ శ్రీశైలం, అంగన్‌వాడీ టీచర్ పద్మ, చాపల మధు, బనుక భారతి, సీఓ వెంకటేష్, నల్లవల్లి మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామస్థులకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులుచేర్పులు, తొలగింపులు వంటి అంశాలపై ప్రజలకు అవ గాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సంబంధిత ఫారమ్‌లలో నమోదుచేసి సమర్పించాలని సూచించారు. ఓటరుజాబితా కచ్చి తత్వం కోసం ప్రజలు పూర్తి సహకారం అందించాలని, గడువు ముగిసేలోపు అవసరమైన పత్రాలను సమర్పించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో గ్రామప్రజలు, స్థానికనాయకులు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవం తానికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## కంప్యూటర్ ఆపరేటర్ నియామకంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**హత్నూర, జులై 13, ప్రభాతవార్త:**

హత్నూర ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసిన వ్యక్తి తనపదవికి రాజీనామాచేసి, హత్నూరమండలం కాసాల గ్రామపంచాయ తీ సర్పంచ్‌గా పోటీచేసి ఓడిపోయిన నవీన్‌కుమార్ అనే అభ్యర్థికి, సంబంధిత అధికారులు అడ్డదారిలో హత్నూర ఎంపీడీవో కార్యాలయంలో తిరిగి కంప్యూ టర్ ఆపరేటర్‌గా నియామకం చేశారని కాసాల గ్రామస్థులు సోమవారం సంగా రెడ్డిలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేసినట్లు తెలి పారు. నిబంధనలకు వ్యతిరేకంగా అడ్డదారిలో నియామకానికి సహకరించిన అధికారులపై చర్యలుతీసుకోవాలని కంప్యూటర్ ఆపరేటర్ నియామకం నిలుపు దల చేయాలని వారు కోరారు.

## ప్రజాసమస్యలపై పోరాటం ఉధృతంచేస్తాం..

-జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్...



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**రామాయంపేట, జులై 13, ప్రభాతవార్త:**

రామాయంపేటకు ప్రకటించిన రెవెన్యూ డివిజన్‌ను వెంటనే గెజిట్ ద్వారా పూర్తిస్థాయిలో అమలుచేయాలని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సోమవారం రామాయంపేట పట్టణ బిజెపి కార్యనిర్వాహక సమావేశం పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్‌రెడ్డి అధ్య క్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పార్టీ బలోపేతం, ప్రజాసమస్యలు, భవిష్యత్‌కార్యాచరణపై నాయకులకు దిశానిర్దే శంచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక ఓటరుజాబితాసవరణ కార్య క్రమాన్ని ప్రతి బూత్‌స్థాయిలో విజయవంతంగా నిర్వహించి, ఒక్క ఓటుకూడా తొలగిపోకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాసమస్యలపై బిజెపి నిరంతరం ప్రజలతరపున పోరాటం చేస్తుందని, అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతంచేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో రామాయంపేట రెవెన్యూ డివిజన్ అమలు, పట్టణం లోని 11వవార్డులో వర్షాకాలంలో ఏర్పడే నీటిముంపు నివారణకు సిద్ధిపేట రోడ్డుపై బ్రిడ్జినిర్మాణం, కోమటిపల్లితండా రహదారి మరమ్మతులు, మున్సిపా లిటీలో జరిగిన అవినీతి వ్యవహారాలపై బాధ్యులపై చర్యలు తీసుకుని నిధుల రికవరీ, పట్టణంలోని అధ్వాన్న రహదారులు, మురుగు కాలువలు, మంచినీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై తీర్మానాలు ఆమోదించారు. ఈ తీర్మా నాల అమలుకు ప్రత్యేక ఉద్యమకార్యాచరణ చేపట్టి గ్రామ, వార్డు, బూత్‌స్థా యిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని జిల్లా అధ్యక్షుడు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్, అనిల్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్, నందిగామ సర్పంచ్ ఆకుల రమేష్, నితిన్, బాసమ్ అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యుజిడి సమస్యలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్

**రామచంద్రాపురం, జులై 13, ప్రభాతవార్త:**

భారతీనగర్ డివిజన్‌పరిధిలోని ఓల్డ్ ఎంఐజి కాలనీలో యుజిడి సమస్యలపై సోమవారం మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా హెచ్‌ఎండబ్ల్యుఎస్ఎస్‌బి మేనేజర్ ధనుం జయ్‌తో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీవాసులు తెలిపిన సమస్యలను, అందచేసిన ప్రతిఫిర్యాదును పరిష్కరించాలని ఏఈని సింధుఆదర్శ్‌రెడ్డి ఆదేశిం చారు. అవసరరమైన ప్రాంతాల్లో కొత్త యుజిడి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అమలుచేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగమణి, బిఆర్ఎస్‌నాయకులు భాస్కర్‌ముదిరాజ్, చిన్న, కుమార్, రాకేష్‌రెడ్డి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిపై అధికారుల అలసత్వం

-అధికారుల తీరుపై తహసీల్దార్ ఆగ్రహం




చౌటకూరులో ప్రజావాణిలో పాల్గొన్న అధికారుల దృశ్యం

**చౌటకూరు, జులై 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన చౌటకూరులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం పట్ల అధికా రుల అలసత్వం మరోమారు బహిర్గతమైంది. ప్ర భుత్వ సూచనల మేరకు నిర్వహిస్తున్న ప్రజావాణిపై అధికారుల తీరు మారకపోవడంతో తహసీల్దార్ నామాల కిష్టయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగే ప్రజావాణిలో ఆయా గ్రా మాల ప్రజలు అందచేసిన దరఖాస్తులను స్వీ కరించి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఉదయం 11గంటలు దాటినా పలుశాఖల అధికారులు హాజరుకాకపోవ డాన్ని తహసీల్దార్ తీవ్రంగా పరిగణించారు. ప్ర భుత్వ కార్యక్రమాల పట్ల అధికారులు అంకిత భా వంతో విధులకు హాజరుకావాల్సి ఉన్నా, పలువురు అధికారులు సమయపాలన పాటించకపోవడం సరి కాదని హెచ్చరించారు. ఇకనుంచి విధుల పట్ల అల సత్వం వహించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ నామాల కిష్టయ్య హెచ్చరించారు.

## ఓటు హక్కును కాపాడుకోండి

-కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఎంజీ.రాములు



ఎస్ఐఆర్ కేంద్రాన్ని సందర్శించిన ఎంజి రాములుయాదవ్

**జహీరాబాద్, జులై 13, ప్రభాతవార్త:**

ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ సర్వే కార్యక్రమం సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కు కోసం ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారా లను నింపి తమ ఓటుహక్కును కాపాడుకోవాలని మండలకాంగ్రెస్ అధ్య క్షులు ఎంజి రాములు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. సోమవారం మండలం లోని సత్వర్‌గ్రామంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాలను తొందరగా పూర్తిచేసి బిఎల్ఓలకు అందజేయాలని సూచించారు. అదేవిధంగా ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ఓటుహక్కును కోల్పోకుండా జాగ్రత్తపడాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు చంద్రశేఖర్ రెడ్డి సొసైటీ కోపరేట్‌చైర్మన్, డైరెక్టర్స్ నర్సిములు, రాజు, పంచాయతీ సెక్రెటరీ సంగన్న, చెన్నాబాశ్వయ్య, వార్డ్‌మెంబర్ ప్రవీణ్, గ్రామపెద్దలు మల్లన్న, మానేయ్య, తుకారాం, అవినీష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సమస్యలు పరిష్కరించండి

-మున్సిపల్ కమిషనర్‌కు మాజీ కార్పొరేటర్ వినతి




మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న మాజీ కార్పొరేటర్

**రామచంద్రాపురం, జులై 13, ప్రభాతవార్త:**

భారతీనగర్ డివిజన్‌పరిధిలో పారిశుధ్యసమస్యలను పరిష్కరించి ప్రజల ఆరోగ్యానికి కాపాడాలని డివిజన్ మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శరెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని వినతిపత్రం అందచేశారు. ఈసంద ర్భంగా మాజీ కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధి లో నెలకొన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకుపోయామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలికవసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పిం చేందుకు అధికారులు ప్రత్యేకదృష్టిని సారించేలా ఆదేశించాలని కమిషనర్ కు విన్నవించినట్లు మాజీ కార్పొరేటర్ వివరించారు.

## నర్సాపూర్ మండలంలో ఎమ్మెల్యే పర్యటన

-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



భూమిపూజ చేసి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, జులై 13, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా మండలపరిధిలోని గ్రామాల్లో పలు అభి వృద్ధి పనులకు, భవననిర్మాణాలకు శంకుస్థాపనచేశారు. ఈమేరకు మండ ల పరిధిలోని తుజాల్పూర్ గ్రామంతో పాటు చిప్పలుతుర్తి ఇబ్రహీంబాద్, జక్కపల్లి తదితరగ్రామాల్లో పర్యటించి ఈగ్రామాలకు సిసి రోడ్ల నిర్మాణా లకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అదేవిధంగా మన్సూరు గ్రామంలో అంగన్‌వాడీ భవననిర్మాణానికి, మహిళాసమాఖ్య భవననిర్మా ణాలకు భూమిపూజలు చేసి, శంకుస్థాపనలు చేశారు. ఈ పనులను త్వరి తగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే ఆయాగ్రామాల సర్పంచులకు కాంట్రాక ర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డితో పాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయాగ్రామాల సర్పంచులు తది తరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగభద్రత కల్పించాలి

-జిల్లా రెవెన్యూ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంకీ

**రామాయంపేట, జులై 13, ప్రభాతవార్త:**

లైసెన్స్ పొందిన రెవెన్యూ సర్వేయర్లకు వేతనాలపెంపుతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని మెదక్‌జిల్లా రెవెన్యూ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియే షన్ అధ్యక్షుడు తాటిపల్లి రాంకీ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా రెవెన్యూ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లైసెన్స్ సర్వేయర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కుని సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం జిల్లాస్థాయిలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటుచేయడం, ప్రభుత్వ గుర్తింపుకార్డులు జారీచేసి భద్రత కల్పించడం, భవిష్యత్తులో లైసెన్స్ సర్వేయర్లకు స్థిరమైన ఉద్యోగభద్రత కల్పించాలని తమ డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే తగినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు. కార్య క్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు నవీన్, కోశాధికారి వెంకటేశ్‌గౌడ్, మహిళా కోఆర్డినేటర్‌లు ప్రియాంక, నవీనతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దళిత కౌలురైతులకు రైతుభరోసా ఇవ్వాలి

-మాల మహానాడు ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం



ఆర్డీవోకు వినతిచేస్తున్న మాల మహానాడు నాయకులు

**నర్సాపూర్, జులై 13, ప్రభాతవార్త:**

దళిత కౌలురైతులకు రైతుభరోసా డబ్బులు ఇవ్వాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ పేర్కొన్నారు. సోమవారం ఆర్డీవో రామ కృష్ణకు మాల మహానాడు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంచేసే వారిలో ఎక్కువగా కౌలుచేసే రైతులు 80శాతం దళితవర్గానికి చెందిన వారే ఉన్నారని గుర్తు చేశారు. కనుక ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు కౌలురైతులకు రైతు భరోసా అందించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లాఉపాధ్యక్షులు తాళ్ల ఆనంద్‌కుమార్, యూత్‌అధ్యక్షులు దాడిగా న రేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్‌నాయకులు మన్నె బిక్షపతి, సభ్యులు నవీన్, మైపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.